యోగాతో మానసిక ఒత్తిడి దూరం

విశాలాంధ్ర - డెంకాడ: ప్రజల మానసిక ఒత్తిడి నివారణకు యోగ చాలా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. శుక్రవారం డెంకాడలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యోగాసనాలను చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.భవాని, ఎమ్మార్వో పద్మావతి, వ్యవసాయ అధికారి పి.నిర్మల, టీడీపీ నాయకులు పల్లె భాస్కరరావు, పాణి రాజు, జనసేన నాయకులు తుమ్మి లక్ష్మి రాజ్, చింతపల్లి రామ్మూర్తి, రొంగలి వెంకటరావు, సిరికి అప్పారావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ రహదారి ఆక్రమణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని రామభద్రపురం అగ్రహారంలో గతంలో ఇచ్చిన జగనన్న లేఅవుట్‌లో ఉన్న ప్రభుత్వ రహదారిని కొందరు ఆక్రమించారని ఇళ్ళ లబ్ధిదారులు ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో సర్వే నెం.61లో 6 ఇళ్ళకు ఒక లేఅవుట్ వేసి లబ్ధిదారులకు అప్పగించారు. వారి ఇళ్ళకు ఇరువైపులా రహదారిని ఏర్పాటు చేసారు. అయితే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు లేఅవుట్‌లో వేసిన రహదారిని ఆక్రమించి మా ఇళ్ళకు ఇబ్బంది పెడుతున్నారని లబ్ధిదారులైన కోనరమణమ్మ, గనివాడ వరలక్ష్మిలు స్థానిక తహశీల్దార్‌కు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసామన్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అక్కడ నాటుతారు... ఇక్కడ నరుకుతారు..!

- అడ్డు కాకపోయినా నరికేసిన చెట్టు
- నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్న రోడ్డు, భవనాలు శాఖ
- ఎమ్మెల్యే మాట కూడా బేఖాతరు

విశాలాంధ్ర - పూసపాటిరేగ: పర్యావరణం పరిరక్షణకు అవసరమని కోట్ల రూపాయలు వెచ్చించి ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున మొక్కలను నాటాలని లక్ష్యం పెట్టుకుని ప్రభుత్వం చేస్తుంటే అధికారులు మాత్రం దానికి విరుద్ధంగా పెరిగిన పచ్చని ఆకులు పువ్వులతో ఉన్న చెట్లను నెలకొరిగిస్తున్నారు. ఎద్దు ఈనింది అంటే దూడను కట్టేయండి అన్నట్టు ఉంది అధికారుల వైనం.. ఎక్కడో 13 మీటర్ల ఎత్తులో వైర్లు ఉంటే వాటిని సాకుగా చూపించి పచ్చని చెట్లను విచక్షణ రహితంగా కొట్టివేస్తున్నారు. ఇంతకుముందు విద్యుత్ వైర్లకు చెట్లు కొమ్మలు అడ్డు తగిలితే మూడు నెలలకు ఒకసారి చెట్ల కొమ్మలు మాత్రమే నరికే వారు. కానీ కొంత కాలంగా ఏం జరిగిందో తెలియదు గానీ నెల రోజులకు ఒకసారి పెట్రోల్ రంపాన్ని తీసుకొచ్చి మనిషి భూమి మీద నిలబడి అందిన కాడికి కోసేస్తున్నారు. అది ప్రభుత్వ చెట్టైనా... ప్రైవేట్ వ్యక్తులవైనా వాళ్లకు అనవసరం. అది చూసిన మానవత్వం ఉన్న ఏ మనిషికైనా బాధ కలగక మానదు. డబ్బులు ఖర్చు పెట్టి మొక్కలు వేయడం ఎందుకు.. ఆ మొక్కలను ఎదగకుండా మళ్లీ డబ్బులు ఖర్చు పెట్టి కట్ చేయడం ఎందుకని అధికారులను పలువురు ప్రశ్నిస్తున్నారు. మంత్లీ బిల్లులు పెట్టుకోవడానికి మరే ఇతర మార్గం దొరకలేదా...పచ్చని చెట్లు నరికి వేయడమే పనా.. అని విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎస్‌యంఎస్ ఫార్మా ముందు ఆ రహదారి మొత్తం ఇదేవిధంగా కోసి పడేశారు. నెల్లిమర్ల నియోజక వర్గం ఎమ్మెల్యే లోకం మాధవి విద్యుత్ అధికారులను ఇప్పటికే చెట్టు నరక వద్దని కొమ్మలు మాత్రమే కొయ్యాలని మండల సమావేశంలో చెప్పినా ఆమె మాట పెడచెవిన పెట్టారు. నేడు యోగాంధ్ర కార్యక్రమానికి అదే రహదారిలో జిల్లా అధికారులు అందరూ వస్తారు. మరి చూడాలి స్పందిస్తారో లేదా అన్నది....

చినదుంగాడలోనే రేషన్ సరుకులు ఇవ్వాలి

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు చినదుంగాడ గ్రామంలోనే రేషన్ సరుకులు ఇవ్వాలని గ్రామస్తులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డిపోకు తమ గ్రామానికి మూడు కిలోమీటర్ల పైనే దూరం ఉంటుందని ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు తెచ్చుకోవడం చాలా ఇబ్బందిగా ఉందని అందుకు తమ గ్రామంలోనే సరుకులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - శృంగవరపుకోట: శృంగవరపుకోట శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా కటకం పావని విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు ఈ ఉపన్యాసం ద్వారా మంచి నైతిక విలువలు అలవర్చుకోవాల్సిన అవసరాన్ని సుస్పష్టంగా గ్రహించారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీధర్ పాల్గొన్నారు.

మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర - వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు గాను 7,8,9 తరగతులలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 10 నుండి 20వ తేదీ లోపు www.cse.ap.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు రుసుము ఓ.సి బీసీ, విద్యార్థులకు రూ.150లు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రూ.75లు దరఖాస్తుతో పాటు చెల్లించాలన్నారు. ఇందుకు సంబంధించి పరీక్ష ఈ నెల 24న నిర్వహిస్తామన్నారు.

నేడు చింతపల్లి బీచ్‌లో యోగాంధ్ర: కలెక్టర్

విశాలాంధ్ర - పూసపాటిరేగ: పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర ప్రదర్శనలలో భాగంగా శుక్రవారం చింతపల్లి బీచ్‌లో ఉదయం 7 గంటల నుండి యోగా ప్రదర్శన ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. యోగా ప్రదర్శన కోసం అధికారులు, ప్రజలు ఉదయం 6.30కి చింతపల్లి బీచ్‌కు చేరుకోవాలని తెలిపారు. పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర ఇప్పటికే రామనారాయణంలో జరిగిందని, 6న చింతపల్లి, 12న రామతీర్థం, 19న శ్రీ గోర్రిపాటి బుచ్చి అప్పారావు తాటిపూడి రిజర్వాయర్ వద్ద జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు అందరు ఆహ్వానితులేనని అన్నారు.

జూనియర్ కళాశాలలో యోగాంధ్ర

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాంధ్ర దినోత్సవం ఉత్సాహభరితంగా జరిగింది. ప్రిన్సిపల్ కృష్ణమూర్తి నేతృత్వంలో అధ్యాపకులు, విద్యార్థులు యోగాసనాలు అనుసరించి ధ్యానంలో పాల్గొన్నారు. ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రిన్సిపల్ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

చెల్లూరులో దివ్యాంగులకు అవగాహన

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: దివ్యాంగుల సాధికారత కోసం నూతన దిశగా ముందుకు సాగుతున్న దివ్యాంగుల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చెల్లూరులో బ్యాగ్స్ అండ్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి సమితి ట్రెజరర్ పి.గోపాల్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బ్యాగ్స్ మరియు టైలరింగ్ శిక్షణ కేంద్రాల ద్వారా దివ్యాంగులకు ఉపాధి అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.జేసుదాస్, సమితి సభ్యులు, ఉపాధ్యక్షులు పిల్లల గౌరి నాయుడు, ట్రెజరీ పి.గోపాలరావు, సెక్రటరీ కానూరు శంకరరావు, కార్యనిర్వాక కార్యదర్శి జె.రామారావు, కమిటీ సభ్యులు దువ్వ చిన్న, కె.సన్యాసిరావు పాల్గొన్నారు.

కోళ్లఫారాన్ని ఊరికి దూరంగా తరలించాలి

విశాలాంధ్ర - మెంటాడ: గ్రామాలలో కోళ్ల ఫారం పెట్టాలి అంటే ప్రభుత్వం నుండి కొన్ని నిబంధనలను

తప్పనిసరిగా ఆచరిస్తూ సంబంధిత సర్టిఫికెట్లను అందుబాటులో ఉంచాలి. స్థల ఎక్విటేషన్ దగ్గర నుంచి సంబంధిత సర్టిఫికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఐదు సంవత్సరాల క్రితం మండలంలోని బిరసాడ వలస గ్రామాన్ని ఆనుకొని ఒక కోళ్లఫారాన్ని ఏర్పాటు చేశారు. గతంలో మండల నాయకులతో గ్రామనివాసులతో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతో ఎటువంటి వాసన రాకుండా జాగ్రత్తలు పాటించారు. అయితే ఇప్పుడు వాసన ఎక్కువ కావడంతో స్థానిక ప్రజలు బిరసాడ వలస గ్రామస్తులు మండల జనసేన పార్టీ నాయకులు సహాయంతో జనసేన మండలపార్టీ అధ్యక్షులు సబ్బవరపు రాజశేఖర్ ఆధ్వర్యంలో కోళ్ల ఫారం దూరంగా తరలించాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, మండల బీజేపీ అధ్యక్షులు మణిపూరి అప్పలనాయుడు, పల్లె సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - భోగాపురం : ముఖ్యమంత్రి సహాయ నిధి మొత్తాన్ని మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు గురువారం బాధితునికి అందించారు. భోగాపురం మండలం గుడివాడ గ్రామానికి చెందిన బోర అప్పారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 1,10,000/- ల ఆర్థిక సాయాన్ని అందించారు.

ఈ చెక్కును ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు బాధితునికి అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ దాసరి అప్పలస్వామి,గ్రామ సర్పంచ్ చిల్ల సురేష్ రెడ్డి,గ్రామ టీడీపీ అధ్యక్షులు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు శారద కృషి భేష్..

విశాలాంధ్ర - కొత్తవలస: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలతో కొత్తవలస మండలంలోని కంటకాపల్లి వద్ద నున్న శారద మెటల్స్ అండ్ అల్లాయ్స్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం చేసిన కృషి భేష్ అని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అభినందించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాంట్ ప్రాంగణంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం, మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజ నాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలుష్య నియంత్రణ శాఖ, విజయనగరం విఎంసి గురువారం నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీలో శారద సిబ్బంది పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు గత వారం నుండి నిర్వహిస్తున్న పర్యావరణ కార్యకలాపాలకు కాలుష్య నియంత్రణ మండలి గుర్తించి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేతులమీదుగా మెమొంటోను బహుకరించారు. కార్యక్రమంలో ఈహెచ్‌ఎస్ - డీజీఎం సూర్య భాస్కర్, హెచ్‌ఆర్ ప్రతినిధి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దత్త సాయి ఆలయ శిఖర పునః ప్రతిష్ట

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ధర్మపురి రోడ్డులో ఉన్న దత్త సాయి సమర్థ పీఠంలో గురువారం సాయిబాబా ఆలయ శిఖర పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అవధూత సాయి సుందర మహరాజ్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989 సంవత్సరంలో ఆలయ శంకుస్థాపన జరిగిందని అనంతరం 1990 సంవత్సరం ఏప్రిల్ 4 శ్రీరామ నవమి రోజున శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట జరిగిందన్నారు. నాటినుండి నేటి వరకు దేవాలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని శిరిడి సాయిబాబా దేవాలయం మొదటగా ఇక్కడే కట్టడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో ఆలయానికి మార్పులు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గురువారం ఆలయ శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. దేవాల యంలో నిరంతరం గురు పౌర్ణమి, ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి, రోజున సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పాలాభిషేకాలు భక్తులతో నిర్వహిస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గుర్ల మండలంలో తాను ప్రత్యేక ఆశ్రమాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన సన్నీ బాబు, రామ్మోహన్, కృష్ణ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర - నెల్లిమర్ల: పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం పైనే మన ఆరోగ్యం ఆధారపడి వుంటుందని నెల్లిమర్ల శాసనసభ్యురాల లోకం నాగమాధవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నెల్లిమర్ల రూరల్ మండల పరిధిలోని వెలగాడలో వున్న నగరవనంలో గురువారం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌తో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ ఈదిశగా చర్యలు ప్రారంభించిందన్నారు. చెట్లను ప్రేమించే వ్యక్తిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక వైపు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మరోవైపు ప్రజా జీవనాన్ని సమతౌల్యం చేస్తూ జీవనం సాగించడంపై దృష్టి సారించారని పేర్కొన్నారు. కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ వనమహోత్సవం ద్వారా ఈ ఏడాది జిల్లాలో నాలుగు లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. కార్యక్రమంలో విజయనగరం ఇన్‌ఛార్జి ఆర్.డి.ఓ. సవరమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి, ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్, హౌసింగ్ పి.డి. మురళి, తహశీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం కంటోన్మెంట్: ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. మానవుల

జీవన సరళిలో పర్యావరణానికి హాని చేసే వాటిని నిర్మూలించాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన వర్క్ షాప్‌లో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు నగరం లోని అంబేద్కర్ కూడలి నుండి జిల్లా పరిషత్ వరకు ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం అనే నినాదంతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సామజిక బాధ్యతగా భావించి పర్యావరణానికి ప్రాణం పోయాలని కోరారు.

చీపురుపల్లి: వన సంరక్షణ చేస్తే మనల్ని మనం సంరక్షించుకున్నట్లేనని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల కృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం చీపురుపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి షిణగం శివాజీ, సాంస్కృతిక విభాగం కన్వీనర్ గండ్రేటి శ్రీను (డప్పు శీను), నగర అధ్యక్షుడు పి.షణ్ముఖరావు, చీపు రుపల్లి జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు జమ్ము రామునాయుడు, మురళీ మోహన్, చిట్టిబాబు, అప్పలనాయుడు, శ్రీను, పీడీ స్వరూప్ పాల్గొన్నారు.

బొబ్బిలి: సమాజంలో రోజు రోజుకు పెరిగి పోతున్న కాలుష్యం నివారణ కోసం సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని ఎమ్మెల్యే బేబి నాయన పిలుపునిచ్చారు.

పట్టణంలో రాణీ మల్లమ్మదేవి పార్కు గట్టుపై మొక్కలను నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మున్సిపల్ చైర్మన్ శరత్ బాబులు పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, పట్టణ సీఐ కె.సతీష్ కుమార్, టీడీపీ కౌన్సిలర్లు, 26వ వార్డు టీడీపీ ప్రతినిధులు రెడ్డి సత్యం, ఏగిరెడ్డి మధు పాల్గొన్నారు.

గజపతినగరం: కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వనం మహోత్సవంలో భాగంగా గురువారం జనసేన పార్టీ పీఏసీ సభ్యురాలు, మాజీ మంత్రి పడాల అరుణ

ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ సిబ్బంది సహకారంతో కళాశాల వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం జనసేన నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్, సీనియర్ నాయకులు మండల లక్ష్మి నాయుడు, గేదెల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాజాం: రాజాం మున్సిపాలిటీ పరిధి గోపాలపురం రోడ్డులో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక

వర్గంలో 90వేల మొక్కలు నాటి పర్యావరణంను కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురవాన నారాయణరావు, పిన్నింటి మోహనరావు, శాసపు రమేష్ కుమార్, దూబ ధర్మారావు, దుప్పల పూడి శ్రీను, వంగా వెంకటరావు, మాదుగుల జయరాం, మరిపి జగన్ మోహన్‌రావు, పెంకి గౌరీశ్వరరావు, పిల్లా సత్యం నాయుడు, మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు పాల్గొన్నారు.

మెరకముడిదాం: మండలంలోని గర్భాం గ్రామంలో ఎంపీడీఓ జి.బాస్కరరావు, తహశీల్దార్ అజు రఫీ జాన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి టి. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా గ్రామంలో చెత్తనుండి సంపద తయారీ కేంద్రంను పరిశీలించారు. అనంతరం చెత్త నుండి సంపద కేంద్రం వద్ద, బోడందర వలస నుండి చెల్లాపురం రోడ్డు వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో విస్తరణాధికారి విశ్వనాథం, ఉపాధి హామీ జెఈ నరేంద్ర కుమార్, సర్పంచ్ గర్భాపు గాబ్రియల్, వైస్ సర్పంచ్ తాడ్డి సత్యంనాయుడు, టీడీపీ నాయకులు తాడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం అధిక సంఖ్యలో మొక్కలను నాటుదామని ఇన్‌చార్జ్ ఎంపీడీవో శీలత అన్నారు. మండలంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా

మండలంలో 25గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ విద్యార్థులు మొక్కలను నాటారు.

రేగిడి: పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రేగిడి ఆమదాలవలస కేంద్రంలో ఎంపీడీవో

పి.శ్యామల కుమారి, తహశీల్దార్ బి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు, తదితర సిబ్బంది మొక్కలు నాటారు. అనంతరం మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరప్రసాదరావు, మండల స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ పద్మ, ఏపీఎం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం ఫోర్ట్: ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో "స్వచ్ భారత్" కార్యక్రమాన్ని గురువారం ఉదయం అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడక మైదానంలో నిర్వహించారు. ముందుగా క్లబ్ సభ్యులంతా నడక మైదానంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని అంతా

పోగుచేసి మంటపెట్టి తగలపెట్టారు. క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలంతా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాలుష్య నివారణకు నడుం బిగించాలని అన్నారు. అనంతరం క్లబ్ మాజీ అధ్యక్షులు పతివాడ నారాయణరావు మాష్టారు పుట్టినరోజు సందర్భంగా క్లబ్ కార్యవర్గమంతా ఆయనను ఘనంగా సత్కరించారు.

విజయనగరం: హరితాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించుకోవాలని విజయనగరం నగరపాలక సంస్థ

కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా వనం మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక పూల్ బాగ్‌లోని నగరపాలక సంస్థ పార్క్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 12,000 మొక్కలను నాటడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రజా సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు ఆనందరావు, నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - తెర్లాం: వాహనదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్థానిక ఎస్ఐ సాగర్ బాబు అన్నారు. మండలంలో వాహన తనిఖీలు చేశారు. అన్ని పత్రాలు కలిగి ఉండాలని లేకపోతే భారీగా ఫైన్‌లు తప్పవని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆటోల్లో ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు.

సీతంలో పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీతం ఎన్ఎస్ఎస్ యూనిట్ కళాశాల క్యాంపస్‌లో మొక్కల పెంపకం డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మజ్జి శశి భూషణరావు మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, జెఎన్‌టీయు-జీవి జిల్లా నోడల్ ఆఫీసర్ ఎన్.సతీష్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్‌వీఎస్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.డి. వి.ఎ. నాయుడు, వెంకటలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ (విద్యాశాస్త్రం) డాక్టర్ ప్రసూన, డీన్ ఆర్‌డితో పాటు విభాగాధిపతులు, ఎన్సిసి లెఫ్టినెంట్ వరలక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్ అధ్యాపకులు పాల్గొన్నారు.

400కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - కొత్తవలస : విజిలెన్స్ అధికారులు గురువారం ఉదయం కొత్తవలస మండలంలో నిర్వహించిన సోదాల్లో భాగంగా నరపాం- దాసరివాణిపాలెం వద్ద ఆటోలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 400 కేజీల పిడిఎస్ బియ్యం అక్రమార్కులనుంచి స్వాదినం చేసుకున్నట్లు విజిలెన్స్ సిఐ బి.సింహాచలం తెలిపారు. నిందితుడు సత్యవరపు వెంకట బంగార్రాజు నుంచి స్వాదినం చేసుకున్న 400 కేజీలు పిడిఎస్ బియ్యం తోపాటూ ఆటోను కొత్తవలస పౌరసరఫరాల ఉప తహసీల్దార్ రామకృష్ణకు అప్పగించినట్లు వివరించారు. నిందితుడిపై 6ఏ కేసు నమోదుచేసినట్లు సిఎస్టిటీ తెలిపారు.

భోగాపురం పంచాయతీకి ఈఓ నియామకం

విశాలాంధ్ర - భోగాపురం: భోగాపురం మేజర్ పంచాయతీకి జిల్లా పంచాయతీ అధికారులు చాల రోజుల తర్వాత ఈవోను నియమించారు. దాదాపు ఏడాది పాటు ఇన్చార్జి పాలనతో గడిచింది. ప్రస్తుతం ఈఓగా కే జయమ్మను నియమించారు. ఎల్ కోట జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఈమెకు గ్రేడ్ -2 పదోన్నతి లభించింది. దీంతో ఆమెను భోగాపురం మేజర్ పంచాయతీకి ఈఓగా నియమించారు.

రికార్డులు సక్రమంగా ఉండాలి

విశాలాంధ్ర - దత్తిరాజేరు: మండలంలో గల అన్ని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల షాపులను మండల వ్యవసాయ అధికారి అనురాధ గురువారం తనిఖీ చేశారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని అన్నారు. బిల్ బుక్‌లను పరిశీలించి, రైతులకు కావలసిన విత్తనాలను అందుబాటులో ఉంచాలని, విత్తన మొలక శాతం కట్టి, 80% మొలక దాటిన నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు పురుగు మందుల సేల్, స్టోరేజ్ డోర్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలియజేసారు.

మిమ్స్‌లో పర్యావరణ దినోత్సవం



విశాలాంధ్ర - విజయనగరం టౌన్: మహరాజా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, నెల్లిమర్లలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంబీబీఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు క్యాంపస్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి, ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: స్థానిక గ్రోత్ సెంటర్లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు అయా పరిశ్రమ యాజమాన్యాలు అందించాలని కార్మికులు ఎంత మంది ఎప్పటీ నుండో పనులు చేస్తున్నారో వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేయాలని డీఎస్పీ భవ్య రెడ్డి ఆయా పరిశ్రమ యాజమాన్యంలను ఆదేశించారు. గ్రోత్ సెంటర్ లో ఉన్న కంపెనీలను డీఎస్పీ భవ్య రెడ్డి పట్టణ సీఐ సతీష్ కుమార్ లు సందర్శించారు. కంపెనీ వారికి తగు సూచనలు చేసి, కంపెనీలలో పనిచేయు వారి స్థానికత వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఎస్సీ యువతకు నైపుణ్యానికి తగ్గట్టు ఉపాధి పథకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాలు ముఖ్యంగా మాలల ఆర్థికాభివృద్ధికి ఎస్.సి. కార్పొరేషన్ నిబద్ధతతో కృషిచేస్తుందని రాష్ట్ర మాలల సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ డా.పెదపూడి విజయకుమార్ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించిన మేరకు ప్రతి ఇంట్లో ఒక ఎస్.సి.యువతీ యువకుడిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా రూపొందించడమే లక్ష్యంగా ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. జిల్లా పర్యటనకు వచ్చిన మాల కార్పొరేషన్ ఛైర్మన్ గురువారం ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతున్న ఉపాధి కల్పన పథకాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి వాటిని ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా వాటిని రూపకల్పన చేయడమే తన పర్యటన లక్ష్యమని ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి.ల ఆర్థికాభివృద్ధికి ఈ ఏడాది రూ.340 కోట్ల బడ్జెట్ కేటాయించిందని, ఈ నిధులతో ఎస్.సి.లకు ఉపయోగపడే రీతిలో స్వయంఉపాధి పథకాలను రూపొందించి అమలుకు శ్రీకారం చుడతామన్నారు. ఈ సమావేశంలో ఎస్.సి.మాల కార్పొరేషన్ డైరక్టర్ కొండ్రు మరిదయ్య, ఎస్.సి.కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డి.వెంకటేశ్వరరావు, ఎస్.సి. నాయకుడు ఆదాడ మోహనరావు తదితరులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం జిల్లాకు వచ్చిన మాల కార్పొరేషన్ ఛైర్మన్ నగరంలో పలు వర్గాలతో భేటీ అయ్యారు. ఎస్.సి.కార్పొరేషన్ కార్యాలయంలో నాక్ పథకం కింద కుట్టుశిక్షణ పొందుతున్న 30 మంది ఎస్.సి.యువతులతో సమావేశమై వారి శిక్షణ గురించి తెలుసుకున్నారు. విజయకుమార్ జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ను క్యాంపు కార్యాలయంలో కలసి జిల్లాలో ఎస్.సి.లు ప్రత్యేకంగా మాలలకు అమలు జరుగుతున్న పథకాలపై చర్చించారు. కలెక్టర్ కార్యాలయ సమీపంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ భవన్‌ను మాలల కార్పొరేషన్ ఛైర్మన్ పరిశీలించారు. భవనం శిథిలావస్థకు చేరిన పరిస్థితిని గమనించి భవనాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి ఆధునీకరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఈ పర్యటనలో ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాల బాలికల వసతి గృహాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.భబిత ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ స్థానిక సుంకర వీధిలో గల 2 సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, మహారాణిపేటలో ఉన్న బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహమును, బాలసదన్ చిల్డ్రన్ హోమ్ ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం యొక్క గదులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు వాటిని శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. పిల్లలకు అందుతున్న మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లను పరిశీలించారు వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. విద్యార్థులతో వారికి మెనూ ప్రకారము భోజనం అందిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈదురుగాలికి నేలకొరిగిన భారీ వృక్షం

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని గురువారం మధ్యాహ్నం వీచిన ఈదురు గాలికి భారీ వృక్షంతో పాటు విద్యుత్ స్తంభం నేలకొరిగాయి. మండలంలోని దబ్బిరాజుపేట జాకేరు ఆర్ అండ్ బి రహదారిలో చామలాపల్లి గ్రామ సమీపంలో గెడ్డ బ్రిడ్జి దగ్గర గల భారీ నిద్ర గన్నేరు చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. దీంతో చామలాపల్లి నుండి వేపాడ గ్రామాలకు రాకపోకలు అంతరాయం కలిగింది. దీంతో స్పందించిన గ్రామ మాజీ సర్పంచ్ కుంచి కోటేశ్వరరావు చెట్లు కటింగ్ చేసే మిషన్స్‌తో మనుషులను పెట్టి చెట్లు కట్ చేయించి రాకపోకలకు ఆటంకం లేకుండా రోడ్డు ఖాళీ చేయించారు. అలాగే విద్యుత్ శాఖకు చెందిన విద్యుత్ స్తంభం విరిగిపోగా విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విషయం తెలుసుకుని విద్యుత్ శాఖ సమాచారం అందించడంతో స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ సూరిబాబు, సిబ్బందిని పంపించి లైన్ క్లియర్ చేయించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

ఐఆర్‌సీటీసీ విమాన ప్యాకేజీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: శాంకరీ దేవి శక్తిపీఠంతో శ్రీలంక రామాయణ యాత్రకు విమాన ప్యాకేజీ ఏర్పాటు చేయడం జరిగిందని ఐఆర్‌సీటీసీ రీజనల్ మేనేజర్ అనూజ్ దుత్తా, ఎగ్జిక్యూటివ్ టూరిజం అధికారి సంఘమిత్ర రావూల్ పేర్కొన్నారు. గురువారం వీటికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నుంచి జూలై మూడో తేదీ వరకు శ్రీలంక రామాయణ యాత్ర వెళ్లడానికి అవకాశం ఉందన్నారు. ఒక్కొక్కరికి 89,845 రూపాయలు చార్జీ తీసుకుంటామని అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఆహార, వసతి సౌకర్యాలు ఉంటాయన్నారు. అలానే మెస్మరైజింగ్ కేరళ, గుజరాత్ పుణ్యక్షేత్రాలు స్టాచ్ ఆఫ్ యూనిటీకి కూడా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆసక్తి గల వారు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిం చారు. ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎంతోమంది భక్తులకు ఎన్నో పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఐఆర్సిటిసి సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - బొబ్బిలి: రానున్న వర్షాకాలం దృష్ట్యా ఇదివరకే టెండర్లు పిలిచిన పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి పూర్తిచేసేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించిన పనులకు సైతం త్వరితగతిన అంచనాలు తయారు చేసి టెండర్లు పిలిచేలా చూడాలని ఆదేశించారు. కాలువలు, కల్వర్టులకు చేయవలసిన మరమ్మతులు గుర్తించి వెంటనే చేపట్టాలని ఆదేశించారు. బోర్ వెల్స్‌కు, కుళాయిలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. పైప్ లైన్ల యొక్క లీకులను అరికట్టాలని ఆదేశించారు. మరమ్మతులకు గురైన వీధి దీపములను గుర్తించి వాటి స్థానంలో క్రొత్తవి వేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, ఏఈ ఈశ్వర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర అర్బన్ స్థాయి 4వ రోజు పోటీలు

విశాలాంధ్ర - విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రా 2025 అర్బన్ స్థాయి 4వ రోజు పోటీలను విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు గురువారం ప్రారంభించారు. స్థానిక రాజీవ్ స్టేడియంలో పాటల పోటీలు, యోగా చిత్రలేఖనం, సంబంధించి సచివాలయాల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక చేసిన వారితో పోటీలు నిర్వహించి, వారి నుండి అర్బన్ స్థాయి లో 1,2,3 కేటగిరీలో ఎంపిక చేయడమైనది. ఈ పోటీలు ఈనెల 7వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పీడీలు, పీఈటీలు, యోగా శిక్షకులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

పుణ్యగిరిలో నూతన దేవస్థానం ప్రతిష్ఠ

విశాలాంధ్ర - శృంగవరపుకోట: పుణ్యగిరిలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ గోదా దేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రబంధ కాలం, బాల బాగోతం, శాంతి పాఠం, అరణిమధనం, అగ్ని ప్రతిష్ఠ, యాగశాల ప్రవేశం, ద్వారతోరణ పూజ, మూర్తి కుంభస్థాపన, శతుష్థాపన పూజ, మూల మంత్ర, మూర్తి మంత్ర, హవనాలు, పూర్ణాహుతి, పంచామృతాభిషేకం, వాస్తు హోమం, వాస్తు బలి, పర్వ బీనీకరణం, తీర్థ ప్రసాద గోష్ఠి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ ఇందుకూరి రఘు రాజు సుధారాణి దంపతులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మెట్టపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామంలో నవ భారత్ ఫౌండేషన్ అధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు 35 మందికి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో పదిమందికి విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సలు నిర్వహించుటకు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూటు శ్రీను, మాజీ సర్పంచ్ చందక శ్రీను, ఎంపీటీసీ మీశాల ఈశ్వరరావు, టీడీపీ నాయకులు మీశాల చిన్నారావు, మానవీయత అధ్యక్షులు గోవిందరాజులు, నవ భారత్ ఫౌండేషన్ అధ్యక్షుడు హరి, అంబేద్కర్ గ్రంథాలయ అధ్యక్షుడు బి.కిశోర్ కుమార్ పాల్గొన్నారు.

మరింత నిఘాకు అత్యాధునిక డ్రోన్

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లాలో నిర్వహించే సభలు, సమావేశాలు, జాతర్లలో మరింత నిఘా ఏర్పాటుకు ప్రత్యేకంగా రూపొందించిన టెథర్డ్ డ్రోన్‌ను రాష్ట్ర పోలీసు శాఖ జిల్లాకు మంజూరు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. సాధారణ డ్రోన్స్‌కు భిన్నంగా, ప్రత్యేక అవసరాలకు కోసం రూపొందించిన టెథర్డ్ డ్రోన్ పని తీరును జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దిష్ట ప్రదేశాల్లో నిర్వహించే సభలు, సమావేశాలు, జాతర్లలో మరింత నిఘాను ఏర్పాటు చేసేందుకు టెథర్డ్ డ్రోన్ ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు. ఈ డ్రోన్ సుమారు 10 గంటలపాటు గాలిలో తేలుతూ ఒక నిర్దిష్ట ప్రదేశంలో జరిగే కార్యకలాపాలపై నిఘా ఏర్పాటు చేసే సామర్థ్యం కలిగి ఉందన్నారు. జి.పి.ఎస్. అవాంతరాలు ఉన్న ప్రదేశాల్లో కూడా ఈ డ్రోన్ పని చేసే సామర్థ్యంతోపాటు ఈ డ్రోను అదనంగా పబ్లిక్ అడ్రస్ సిస్టం, డే/నైట్ విజన్ కెమెరా, ఐఆర్ కెమెరాలను కలిగి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎ.వి.లీలా రావు, డ్రోన్ పైలట్స్ నరేష్, వెంకటేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ అమలు తక్షణమే నిలిపివేయాలి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్: పని గంటల పెంపు, నైట్ షిఫ్ట్‌లో మహిళలతో పని చేయించడం అందుకు అనుగుణంగా కార్మిక చట్టాల్లో మార్పులు చేస్తూ తెలుగు దేశం (కూటమి ప్రభుత్వ) క్యాబినెట్ చేసిన నిర్ణయాలను తక్షణమే నిలిపివేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేష్, కార్యదర్శి ఆయిలాడ జగన్మోహన్రావు డిమాండ్ చేశారు. వీటి అమలకు ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పలువురు కార్మికులు లేబర్ కోడ్స్ అమలుపై నిరసన వ్యక్తం చేశారు. మోడీ బిజెపి ప్రభుత్వ అడుగుజాడల్లో చంద్రబాబు ప్రభుత్వం నడుస్తుందని మండిపడ్డారు. బ్రిటిష్ కాలం నాడే కార్మిక వర్గం పోరాడి 8 గంటల పని దినాన్ని సాధించు కుందని, దాన్ని 10 నుంచి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికుల శ్రమను మరింత దోపిడీ చేయడమేన న్నారు. రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు నిలిపివేయాలని, లేని పక్షంలో జులై 9న కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమ్మెకు సిద్ధం కాబోతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రమణ, పాపారావు, రాఘవ, సుధీర్, వాసు, వెంకటేష్, సురేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - గజపతినగరం: గజపతినగరం వైసిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు అప్పల నరసయ్య మాట్లాడుతూ వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేసినందుకు వైసీపీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఓటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు మోసాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గార తౌడు నాయకులు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, కరణం ఆదినారాయణ, కర్రి రాము నాయుడు, కే.పైడువునాయుడు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

వెన్ను పోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డిదే

విశాలాంధ్ర - బొబ్బిలి: గత ప్రభుత్వ పాలనలో కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ప్రతి ప్రతిపక్ష పార్టీ నేతలు వర్ధన్నాల డ్రామా ఆడుతున్నారని జగన్ ముఠా పై ఎమ్మెల్యే బేబి నాయన మండిపడ్డారు. తొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం పై తప్పుడుగా విమరి శ్స్తోందని ఖండించారు. కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా బొబ్బిలి పట్టణంలో ఉన్న ఫూల్ బాగ్ రోడ్డును బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు సహకారంతో అభివృద్ధి చేస్తామని,



అలాగే గొర్లి సీతారాంపురం రోడ్డు మరియు పాత బొబ్బిలికి వెళ్లే రోడ్డును (రైల్వే స్టేషన్ జంక్షన్ నుండి పాత బొబ్బిలి) కొరకు రూ9.0 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలిచి ఆ రోడ్ల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారు సహకారంతో ఇప్పటికే గ్రామాలలో రోడ్లు వేశామని, ఇంకా కొన్ని గ్రామాలకు కనెక్టివిటీ రోడ్ల కోసం ఎస్టిమేట్లు పంపించామని తెలిపారు.

లారీ ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - రామభద్రపురం: మండల పరిధిలోని రొంపిల్లివలసజంక్షన్ వద్ద గురువారం లారీ ఢీకొని ఒక యువకుడు మృతి చెందాడని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం దత్తిరాజేరు మండలం స్టేషన్ బూర్జవలస గ్రామానికి చెందిన కస్తూరి సాయి 21సం తండ్రి ప్రభాకర్ రావు రామభద్రపురం నుంచి ఇంటికి వెళుతుండగా విజయనగరం నుంచి రామభద్రపురం వైపు వస్తున్న లారీ ఎదురుగా రొంపిల్లివలస జంక్షన్ వద్ద ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయి ప్రమాద స్థలములోనే మృతి చెందాడు. మృతదేహాన్ని సేవ పంచనామ కొరకు బాడింగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు. అలాగే చేతికి అంది వచ్చిన కొడుకు పెళ్లి కాకముందే అనంత లోకాలకు వెళ్లిపోయాడని తల్లిదండ్రులు గ్రామస్తులు బోరున ఏడ్చారు.

591 క్వింటాల వరి విత్తనాలు సిద్ధం

విశాలాంధ్ర - వంగర: మండలానికి వివిధరకాల వరి విత్తనాలు వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి తట్టికోట కన్నబాబు వెల్లడించారు. ఎంటియు 1064 రకం 355 క్వింటాలు, ఎంటియు 7029 రకం 765 క్వింటాలు వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎం టి యు 1121 రకం విత్తనాలు 101 క్వింటాలు, ఎం టి యు 1318 క్వింటాల వరి రకం విత్తనాలు 10బి2 క్వింటాలు, ఆర్ జీ ఎల్ 2737 వరి రకం విత్తనాలు 48 క్వింటాల సిద్ధంగా ఉన్నాయన్నారు.

ఎమ్మెల్యేకు మున్సిపల్ ఉద్యోగుల వినతి

విశాలాంధ్ర - రాజాం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ ఉద్యోగులు గురువారం స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్‌కు వినతిపత్రం అందజేసారు. సంఘం నాయకులు సత్యనారాయణ, దాసు, శ్రీధర్, శారద తదితరులు ఎమ్మెల్యేను కలిసి డిమాండ్లు తెలియజేసారు. సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలు పెంచాలని, 15 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన వారిని పర్మినెంట్ చేయాలని వినతిలో కోరారు.

పేద అమ్మాయి పెళ్లికి 10వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పూసపాటిరేగ: మండలంలో కనిమెట్ట పంచాయతీ గుండపురెడ్డిపాలెం గ్రామంలో నిరుపేద కటుంబానికి చెందిన సింక ముసలయ్య కమార్తెకు వివాహం కుదిరింది. సదరు విషయం మండల పార్టీ అధ్యక్షుడు జలపారి శివకు పెళ్లి విషయం తెలియజేసి, తన ఆర్థిక పరిస్థితి వివరించారు. ఆ నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తన సేవాగుణాన్ని మరోసారి చాటుకున్నారు. సింక ముసలయ్య తనకు అందించిన సహాయానికి ధన్యవాదాలు తెలిపారు. జలపారి శివ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్, నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యురాలు లోకం నాగమాధవి సేవాతత్పరతే తనకు నిరంతర ప్రేరణ అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జలపారి శ్రీనివాసరావు,లంకలపల్లి వెంకటేష్, చింతపల్లి సంతోష్, ఉక్కుడు తవుడు, రాయపురెడ్డి అప్పన్న, గుండపురెడ్డి గోవింద, సింక కృపారావు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు మరో అవకాశం

విశాలాంధ్ర - కొత్తవలస : కొత్తవలస మండలంలోని అర్థాన్నపాలెం వద్దనున్న ఏ. పి మోడల్ స్కూల్, కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలతో పాటూ 7,8,9 తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి గానూ దరఖాస్తూ చేసుకునేందుకు విద్యాశాఖ కమీషనర్ మరో అవకాశం కల్పించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఆర్.పారిజాతం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు.

నగర సుందరీకరణకు విఘాతం కలిగించొద్దు

విశాలాంధ్ర - విజయనగరం: నగర సుందరీకరణకు విఘాతం కలిగించే ఏ చర్యలనైనా ఉపేక్షించబోమని స్టాండింగ్ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. గురువారం నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. అజెండాలో పొందుపరిచిన 31 అంశాలలో 2 అంశాలు మినహా మిగిలిన వాటికి సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే టేబుల్ అజెండాలో పొందుపరిచిన 5 అంశాలకు ఆమోదం లభించింది. సమావేశానికి ముందు వివిధ విషయాలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. నగర క్రమబద్ధీకరణ పై ప్రణాళిక అధికారులను సభ్యులు నిలదీశారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు రేగాన రూపాదేవి మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం ఆలస్యానికి గల కారణాలను తెలపాలన్నారు. ఈ విషయమై అధికారులు స్పందిస్తూ ఈనెల 18వ తేదీన జరగనున్న సాధారణ సమావేశంలో అంబేద్కర్ భవన నిర్మాణ పనులకు ఆమోదం తెలిపిన మరుసటి రోజు నుండి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 79 లక్షల రూపాయల సాధారణ నిధులను వెచ్చించనున్నట్లు వెల్లడించారు. సమావేశం అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగర సుందరీకరణకు కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందని అందుకు తగ్గ పర్యవేక్షణ ఉండే విధంగా అధికారులు చూడాలన్నారు. అందరి సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ వి వి రాజేష్,అల్లు చాణిక్య, సుంకర నారాయణస్వామి, రేగాన రూపాదేవి, కమిషనర్ పల్లి నల్లనయ్య,సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - రాజాం: రాజాం మండలం పొగిరి సచివాలయం వద్ద రైతులకు రాయితీపై వరి విత్తనాలను ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో రైతులను పూర్తిగా సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన ధాన్యం బకాయిలు నేడు కూటమి ప్రభుత్వం తీర్చి రైతుల సంక్షేమం కోసం అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు,సుమల వెంకట మన్మథరావు, జద్దు విష్ణు, గురవాన నారాయణరావు, దుప్పల పూడి శ్రీను, వంగా వెంకటరావు, జగన్ మోహన్, జద్దు మోహన్, ఎన్.స్వామి నాయుడు, డి.మురళీ, మాదుగుల జయరాం పాల్గొన్నారు.

7న రాజాంలో మెగా యోగా ర్యాలీ

విశాలాంధ్ర - రాజాం: రాజాంలో ఈ నెల 7వ తేదీ శనివారం యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మెగా ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వావిలపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మండల, అధికారులు, సిబ్బంది సచివాలయాల వారీగా జరుగుతున్న యోగా కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. నమోదైన యోగాభ్యాసకులందరూ తప్పనిసరిగా వచ్చేలా చేయాలన్నారు.

విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో

విశాలాంధ్ర-జామి: మండలంలోని విత్తనాలు అమ్మకాలు చేసే దుఖాణాలలో మండల వ్యవసాయాధికారి పి.కిరణ్‌కుమార్ గురువారం తనిఖీలను నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తనికీలను నిర్వహిస్తున్నామన్నారు. దుఖాణాలలో ణ్యాతమైన విత్తనాలు అమ్మకాలు జరుగుతున్నాయా లేదా అనేది గుర్తించడం జరుగుతుందని తెలిపారు. విత్తనాల కంపెనీలు, వత్తన మొలక మొలక నిర్ధారణ పరీక్షలను చేసారా లేదా అనేది తెలుసుకున్నారు. వచ్చిన నిల్వలు, రిజిస్టర్‌లో నమోదును తనిఖీ చేసారు. అలాగే విత్తనాల నిల్వలు, ధరల పట్టికపై ప్రదర్శించాలని సూచించారు. తప్పులు లేకుండా రికార్డులను మెయింటైన్ చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో 1800 క్వింటాళ్ళు, ప్రవేటు దుఖాణాలలో 1100 క్వింటాళ్ళు వరకు వరి విత్తనాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. సోమవారం నుంచి రైతు సేవా కేంద్రాలలో రైతుల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.

ఎంకె వలసలో అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - జామి: మండలంలోని మొకాసా కొత్తవలస గ్రామంలో ఈనెల 3వతేదీనుంచి 5వ తేదీ వరకు శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలను గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. 5వ తేదీన స్వామి విగ్రహ ప్రతిష్టను వేదమంత్రోచ్చరణ, హోమాల నడుమ ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలను, మండల స్థాయిలో కోలాటం పోటీలను విజేతలకు బహుమతులను అందజేసారు.

నవోదయ ఇంటర్ ప్రవేశంలో డాక్టర్ వరలక్ష్మి స్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్: శృంగవరపుకోట మండలంలోని కిల్తంపాలెం జవహర్ నవోదయ విద్యాలయంలో ఇంటర్ ప్రవేశానికి భవానీనగర్ లోని డాక్టర్ వరలక్ష్మీ పబ్లిక్ స్కూల్ నుండి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నవోదయ విద్యాలయం నిర్వహించిన ఇంటర్ ప్రవేశ పరీక్షకు ఆరుగురు డీవీఎల్ డాక్టర్ వరలక్ష్మీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఇల్లా నికిత, మోపాడ తన్మయి శ్రీ, గల్లా వేదా, కల్లా గుణశేఖర్, అనే నలుగురు విద్యార్థులు ఇంటర్‌లో ప్రవేశానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా, స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మీ, డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ జానకీ దేవి, ఇతర ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వారి విజయాన్ని స్కూల్ వారు పురస్కరించుకుని సన్మానించారు. ఈ విజయం డాక్టర్ వరలక్ష్మి స్కూల్ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం. నవోదయ విద్యాలయంలో ఇంటర్ చదువుటకు అవకాశం లభించడం వారి శ్రమ మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహానికి ఫలితం.

జూన్ 14లోగా ఆధార్ సీడింగ్ లింకేజీ పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి: ఈనెల 14వ తేదీలోగా సమీపంలో గల పోస్ట్ ఆఫీసులలో సేవింగ్స్ ఖాతాలు ప్రారంభానికి అవకాశం కల్పిస్తున్నామని చీపురుపల్లి పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి కే సాయి గురువారం నాడు విలేకరులకు తెలిపారు .సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం మరియుఎన్ పి సి ఐ లింకేజ్ చేయుట కోసం రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాలు మేరకు చీపురుపల్లి పోస్ట్ ఆఫీస్ పరిధి లో ఉన్న కార్యాలయాల్లో ఈ నెల 14 వ తేదీ లోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్ పి సి ఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేస్తున్నామని చీపురుపల్లి సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ %ఖ% సాయి కిషోర్ విలేకరులకు తెలిపారు. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్, సచివాలయ యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో ఈ నెల 14 వ తేదీ లోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్ పి సి ఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం చేస్తున్నట్లు చెప్పారు. ఖాతాలు ప్రారంబంప చేయదలిచినవారంతా పోస్ట్ ఆఫీస్ లో కేవలం రూ.200/- చెల్లిస్తే సరిపోతుందన్నారు. దీనికి ఎలాంటి అదనపు రుసుము అవసరం లేదు అని, కేవలం ఆధార్ నెంబర్, ఫోన్ ద్వారా సులభంగా ఓపెన్ చేస్తారు. ఆధార్ సీడింగ్ జరిగిన ఐ పి పి బి ఖాతాలో జమ కాబడిన (కేంద్ర మరియు రాష్ట్ర)పథకాల నగదు ను ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ ఎన్ఏ ఈ ఫ్ టీ, ఐ ఎం పి ఎస్. యు పి ఐ కూడా చేసుకునే సౌకర్యం కూడా కలదు అని తెలియచేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర - డెంకాడ: మండల కేంద్రంలో డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 17 వాహనాలకు ఈ చలానా విధించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతలను పాటించాలని ఫోర్ వీలర్స్ తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, లైసెన్సు కలిగి ఉండాలని, అలాగే టూ వీలర్ నడిపే వారికి హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భం గా ఈసంవత్సరం ప్లాస్టిక్ తో ముప్పు అనే నినాదంతో ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.బబిత అన్నారు. జిల్లా న్యాయస్థానాల సముదాయం లో ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పజలందరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా జడ్జి బి.అప్పలస్వామి, ఐదవ అదనపు జిల్లా జడ్జి ఎస్ పద్మావతి, సీనియర్ సివిల్ జడ్జి బీహెచ్‌వి లక్ష్మి కుమారి, జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ సెక్రటరీ ఎ.కృష్ణ ప్రసాద్, మొబైల్ కోర్టు జడ్జి బుజ్జి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కె.రవి బాబు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: మండల పరిధిలో గల ఇంగిలాపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం గజపతినగరం

నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు గాడి కృష్ణస్వామి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. బావి తరాలకు పచ్చని భూమి, స్వచ్ఛమైన గాలి అందించవచ్చని తెలియజేసారు. కాలుష్యం నుండి కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాడ్డి రవి, నిష్ఠల మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ కార్యాలయంలో..

విజయనగరం టౌన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి కార్యాలయంలో డీఎహెచ్వో డాక్టర్ ఎస్.జీవన రాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వాతావరణంలో వచ్చే మార్పులను పొల్యూషన్ను మొక్కలు నాటడం వలన పర్యావర్ణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎన్ సి డి డాక్టర్ వి.వి.బి సుబ్రహ్మణ్యం ఇతర ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ జీవీ యూనివర్సిటీలో ...

విజయనగరంలోని జేఎన్టీయూ జీవీ ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షించుకొనవలసిన బాధ్యత, సమతుల్య పర్యావరణాన్ని భవిష్యత్ తరాలకి అందించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొని 25 వివిధ రకాల పళ్ళ మొక్కలను నాటారు.

మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో...

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహారాజాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఒక చెట్టు తల్లి పేరుతో 2.0 అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో కళాశాల

అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లుల పేరుతో ఒక మొక్కను నాటుతూ, తల్లితనానికి భూమాతకు తమ కృతజ్ఞతను తెలియజేశారు. ప్రతి మొక్కను తల్లి పేరు వ్రాసిన ట్యాగ్‌తో గుర్తించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. ఎం. రామయ్య మాట్లాడుతూ తల్లి జీవితంను పోషిస్తుందన్నారు. చెట్టు జీవితానికి ఆశ్రయం కలిగిస్తుందని ఈ కార్యక్రమం ద్వారా రెండింటికీ మేము గౌరవం తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల. ఎన్ఎస్ఎస్ యూనిట్ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

డెంకాడ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి డెంకాడ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత కూడా తీసుకొని పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పద్మావతి ఎంపీడీవో వై భవాని ఎంపీపీ బి.వి.యస్.వాసుదేవ రావు కూటమి నాయకులు, పల్లె భాస్కరరావు, పాణిరాజు, తుమ్మి లక్ష్మీ, చింతపల్లి రామ్మూర్తి, సిరికి

అప్పారావు, మండల పరిషత్ సిబ్బంది, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జామి: పర్యావరణ పరిరక్షణపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డి.సునీత సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జామిలో అన్ని అంగన్‌వాడీ

కేంద్రాల పరిదిలో ఉన్న బాలింతలు, గర్భిణీలకు, చిన్నారులకు పర్యవరణ సంరక్షణపై అవగాహన కల్పించారు. ముందుగా పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ఖాళీ స్థలాలల్లో మొక్కలను నాటాలని సూచించారు. అలాగే మొక్కలు నాగుకునే విదానాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జామిలో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

రాజాం: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జీఎంఆర్ఐటీ), రాజాం క్యాంపస్‌లో

గురువారం ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ యూనిట్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డైరెక్టర్, జి ఎమ్ ఆర్ వి ఎఫ్ డాక్టర్ జె.గిరిష్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి. ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్స్ డా. ఎమ్. వి. నాగేశ్వరావు, డా. కె. రవీంద్రనాథ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. వి. ఎస్. ప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వేపాడ: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణకు సాధ్యమవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. సూర్యనారాయణ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణం దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన వేపాడలో గల చెత్త

సంపద కేంద్రం దగ్గర మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, ఎంపీటీసీ గాడి గంగతల్లి,టిడిపి నాయకులు నిరుజోగి దాలినాయుడు మాస్టర్, బంగారు నాయుడు,ఏపీఓ పి.ఆదిలక్ష్మి,ఏ.పి.ఎం. సూర్యనారాయణ,మండల పరిషత్తు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెంటాడ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. ప్రపంచ

పర్యావరణ పరిరక్షణ దినోత్సవం, వన మహోత్సవ దినం సందర్భంగా మండలంలోని ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, టిడిపి మండల అధ్యక్షులు చలుమూరు వెంకట్రావుల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఇ.ఓ.పి.అర్.డి విమల కుమారి మెంటాడ మండల పీహెచ్సీ డాక్టర్ జి.కల్పన సీనియర్ అసిస్టెంట్ శర్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో స్థానిక పెదకండేపల్లి రహదారిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. చెట్లను కాపాడుదాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... వృక్షో రక్షతి రక్షితః అంటూ నినాదాలు చేసారు. సువర్ణ గన్నేరు, పారిజాతం, నేరేడు, వేప తదితర మొక్కలను ఉచితంగా పంపిణీ చేసారు. రహదారి పక్కన మొక్కలు నాటారు. కార్యక్రమంలో జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ యమ్.చిన్న బాబు, ఉపాధ్యాయులు పి.దివాకరం, ఇంటి కోటేశ్వరరావు, పూడి రాజు, నేతేటి లక్ష్మణ రావు, పి.సూరిబాబు, వాలంటీర్లు ఎ.ప్రభాస్,

యస్.ప్రసాద్, బి.హృషీకేశ్, లాస్య శ్రీ, ఉపాధ్యాయిని లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిమెట్ట గ్రామ పంచాయితీలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు జలపారి అప్పుడుదొర(శివ) ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 50 మొక్కలను ఉపాధి హామీ శ్రామికులతో కలిసి

మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ యొక్క ఆవశ్యకతను, పర్యావరణ సమతుల్యతలో చెట్లు పోషించే పాత్రను కూలంకషంగా అవగాహన కల్పించారు. పర్యావరణ కాలుష్యానికి ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా మూలమని అవకాశం ఉన్నంతవరకు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కనిమెట్ట పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కూనిశెట్టి గోవిందరావు, కూటమి నాయకులు జలపారి శ్రీనివాసరావు, కూనిశెట్టి సతీష్, మర్రి అప్పారావు, రాయపురెడ్డి అప్పన్న, పంచాయతీ కార్యదర్శి గండమాని అసిరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కార్తీక గురుమూర్తి, ఉపాధి హామీ మేట్లు, ఉపాధి హామీ శ్రామికులు తదితర నాయకులు పాల్గొన్నారు.

విజయనగరం రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, త్యాడ రామకృష్ణారావు (బాలు) అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం

సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, త్యాడ రామకృష్ణారావు (బాలు) ఆధ్వర్యంలో బుదవారం స్థానిక 42వ డివిజన్, కామాక్షినగర్, అయ్యన్నపేట మున్సిపల్ వాకింగ్ ట్రాక్ వద్ద అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ మజ్జిగ చలివేంద్రం శిబిరంలో మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుంబిగించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, వాటియొక్క నష్టాలను ప్రజలకు తెలిసేలా చేయాలని,ప్రతీఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు.

తెర్లాం: మండల కేంద్రంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ పనులు ద్వారా ఎం పి పి ఉమాలక్ష్మి అధ్యక్షతన

మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి తో పాటు స్పెషల్ ఆఫీసర్ తారక రామారావు , బొబ్బిలి ఏ ఎం సి చైర్మన్ వెంకట నాయుడు, తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎం డి ఓ అర్ రాంబాబు , ఉపాధి హామీ ఏ పి ఓ సుశీల మరియు కింద స్థాయి సిబ్బంది ఈ మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు.

చీపురుపల్లి: పర్యావరణ దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి మండలం గొల్లలమలగంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మొక్కలు నాటి ఘనంగా దినోత్సవాన్ని జరిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళావెంకటరావు

ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావణ దినోత్సవం కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. గొల్లలములగాం గ్రామ సచివాలయం ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గడే సన్యాసప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు లిఅలమండ నరసింహమూర్తి,గడే సత్యనారాయణ, గంట్యాడ శ్రీను,గడే సీతంనాయుడు, కలిశెట్టి రాము నాయుదులి తదితరులు పాల్గొన్నారు. గొల్లలములగాం గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మూడవ సచివాలయం పరిధిలో అధికారు లు ప్రజా ప్రతినిధులు తో కలిసి సచివాల ఆవరణలో తహసిల్దార్ ఎన్ రాజారావు. మొక్కలు నాటారు.. ఈ

కార్యక్రమంలో డి. యల్. డి. ఓ. హేమసుందర్రావు, ఎంపీడీఓ యల్. త్రినాధరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు ఏపీఎం అప్పలనాయుడు, ఉపాది హామీ పిఓ శ్రీనివాస్, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ రాణి, శానిటేర్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, వార్డ్ మెంబెర్ పోలీస్, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, పి.గణేష్, గెరిడి రామారావు, వెంకీ, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్: విజయనగరం కేంద్రంలో శృంగవరపుకోట అటవీ శాఖ సిబ్బంది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట డిప్యూటీ రేంజర్ అధికారి రవికుమార్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు తమ భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని సంరక్షించడానికి ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారులు శ్రీనివాసరావు, వాచర్ రాజబాబు, అటవీశాఖ డిప్యూటీ రేంజర్ అధికారి రవికుమార్, జిల్లా అటవీశాఖ అధికారి కొండలరావు, రేంజర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు లక్ష్మివారం ఉదయం 6 గంటలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు ఈ సందర్భంగా క్రీడాకారులతో శ్రీరాములు

మాట్లాడుతూ మొక్కలు మానవాళి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఆస్తులు ఉన్న వారి కంటే ఆరోగ్యంగా ఉన్నవారే అధిక సంపన్నులని, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడానికి మొక్కలు నాటడం ఎంతో మంచిది అని, మీ ఇంటి చుట్టుపక్కల పర్యావరణానికి పనికొచ్చే మొక్కలను నాటాలని ఆకాంక్షించారు.

ఎస్.కోట మండల అభివృద్ధి కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల అభివృద్ధి అధికారి శ్రీ సతీష్ ఆధ్వర్యంలో మొక్కలు

నాటడం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది, ప్రజలు మరియు పర్యావరణ హితైషులు సక్రియంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో (ఈఓ), పి.ఆర్.డి , వివి లక్ష్మి మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శివరామరాజుపేటలో ఉపాధి హామీ కూలీలు చెరువు గట్ల పునరుద్ధరణకు మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ జగదీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ చెరువు గట్లపై మొక్కలు నాటడం ద్వారా నేల కోత తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకం కేవలం ఉపాధి కల్పనకు మాత్రమే కాకుండా పర్యావరణ సంరక్షణకు కూడా కృషి చేస్తుందన్నారు. ఈ శివరామరాజుపేట గ్రామం చేసిన కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది సర్పంచ్ జగదీష్ అభిప్రాయపడ్డారు.